మన ప్రజా ప్రతినిధి

ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :282 గురువారం ఆగష్టు 6 2026, పేజీలు - 4 వెల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH


# తుమ్మిడిహెట్టికి అనుమతులు ఇప్పించండి

- జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణమహారాష్ట్ర సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- బ్యారేజీ ఎత్తు పెంపునకు మహారాష్ట్రను ఒప్పించాలని కేంద్రానికి వినతి
- చర్చల ప్రక్రియ ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి హామీ



న్యూఢిల్లీ, ఆగస్టు 5 (మనప్రజాప్రతినిధి): ప్రాణహిత నదిపై ప్రతిపాదిత తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఇప్పించడంతో పాటు బ్యారేజీ ఎత్తు పెంపునకు మహారాష్ట్రను ఒప్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరారు. బుధవారం ఢిల్లీలో జల్ శక్తి మంత్రి కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి పాల్గొన్న సీఎం ఈ అంశంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తాను రాసిన లేఖ, దానిపై ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి జల్ శక్తి శాఖకు పంపిన లేఖను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ సాగునీటి అవసరాలను తీర్చడంలో ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమని, అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాల మధ్య 148 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి ఒప్పందం కుదిరిన విషయాన్ని

2

# సాగునీటి ప్రాజెక్టులపై సీఎం విజ్ఞప్తి



- కేంద్ర పర్యావరణ మంత్రిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి
- పాలమూరు, గౌరవెల్లి, సీతమ్మ సాగర్, డిండి ప్రాజెక్టులపై విజ్ఞప్తి
- సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో త్వరితగతిన అనుమతులు కోరిన రాష్ట్రం
- జాప్యంతో ప్రాజెక్టుల వ్యయం పెరుగుతోందని కేంద్రానికి వివరణ

2

# మూసారంబాగ్ వంతెన... నల్గొండ ఎక్స్‌రోడ్స్ ఫ్లైఓవర్ పనుల సమీక్ష



- మంత్రి పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్ క్షేత్రస్థాయి పరిశీలన
- పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు
- రూ.672 కోట్ల విలువైన రెండు ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష
- హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యమని వెల్లడి

2

# సమ్మక్క సాగర్‌పై హరీశ్ రావు ప్రశ్నలు

- ప్రాజెక్టుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్
- కర్ణాటక సమావేశంపై సందేహాల వ్యక్తీకరణ
- 47 టీఎంసీల ప్రాజెక్టుపై ఆరోపణలు
- ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్




2

# గోదావరి జలాలపై హరీశ్ రావు విమర్శలు




- తెలంగాణ ప్రాజెక్టులపై చంద్రబాబు లేఖను తప్పుబాటు
- ప్రాజెక్టుల అనుమతుల రద్దు కోరారని ఆరోపణ
- నీటి హక్కుల విషయంలో రాజీ లేదన్న హరీశ్ రావు
- తెలంగాణ ప్రయోజనాలను కాపాడుతామని స్పష్టం

2

# పొగాకు రైతులకు జగన్ భరోసా



- దేవరపల్లిలో రైతులతో భేటీ
- పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్
- రైతుల సమస్యలపై పోరాటానికి అండగా ఉంటానని హామీ
- వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో జనసందోహం

దేవరపల్లి, ఆగస్టు 5 (మనప్రజాప్రతినిధి): తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లిలో పొగాకు రైతులతో వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు. రైతులతో మాట్లాడిన జగన్, పొగాకు పంటకు సరైన ధర లభించక తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం తమ వంతు పోరాటం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలో ఉన్న సమయంలో రైతు సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చామని, ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ రైతుల సమస్యలపై రాజీపడబోమని జగన్

2

# గుజరాత్‌లో చండీపుర వైరస్ కలకలం



- 22 మంది చిన్నారుల మృతి.. ఏడుగురికి చికిత్స
- 35 మందికి వైరస్ నిర్ధారణ.. పలు జిల్లాల్లో కేసులు
- అరుదైన వైరస్‌పై ఆరోగ్య శాఖ అప్రమత్తం
- పిల్లల్లో లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచన

3

# విశాఖ ఎకనామిక్ రీజియన్‌కు... రూ.9.50 లక్షల కోట్ల లక్ష్యం



- విశాఖ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులతో ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే కార్యాచరణ
- పోర్టులు, ఏఐ డేటా సెంటర్లు, క్లీన్ ఎనర్జీకి పెద్దపీట

3

# తుమ్మిడిహెట్టికి అనుమతులు ఇప్పించండి

మెదటి పేజీ తరువాయి









సీఎం గుర్తు చేశారు. అనంతరం పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్ఛ్ సెంటర్ (సీడబ్ల్యూపీఆర్ఎస్) నిర్వహించిన అధ్యయనంలో 148 మీటర్లు, 152 మీటర్ల ఎత్తుల్లో బ్యారేజీ నిర్మించినా ముంపు ప్రభావంలో పెద్దగా తేడా ఉండదని తేలిందని వివరించారు. ముంపులో సగం వరకు నదీగర్భంలోనే ఉంటుందని కూడా కేంద్ర మంత్రికి వివరించారు. 148 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మిస్తే అవసరమైన స్థాయిలో గురుత్వాకర్షణ పద్ధతిలో నీటి సరఫరా సాధ్యం కాదని, 150 నుంచి 152 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తే విద్యుత్ వినియోగం లేకుండానే గ్రావిటీ ద్వారా నీటిని సరఫరా చేసే అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. దీంతో సాగునీటి పంపిణీ మరింత సమర్థవంతంగా జరిగి విద్యుత్ వ్యయం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బ్యారేజీ ఎత్తు పెంపునకు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని, వీలైనంత త్వరగా తెలంగాణమహారాష్ట్ర రాష్ట్రాల మధ్య సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలకు సాగునీటి వసతి కల్పించడంతో పాటు వ్యవసాయాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని వివరించారు. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ఈ అంశంపై లేఖ అందినట్లు కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తెలిపారు. తొలుత కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ, మహారాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చల ప్రక్రియ ప్రారంభిస్తామని వెల్లడించారు. అనంతరం రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ మంత్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, వేమ్ నరేందర్ రెడ్డి, రామసహాయం రఘురాం రెడ్డి, పోరిక బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, అనిల్ యాదవ్, డాక్టర్ కడియం కావ్య, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, శాఖ ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులపై సీఎం విజ్ఞప్తి

మెదటి పేజీ తరువాయి



న్యూఢిల్లీ, ఆగస్టు 5 (మనప్రజాప్రతినిధి): పాలమూరురంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మ సాగర్, డిండి సాగునీటి ప్రాజెక్టులకు తక్షణమే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌ను కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి పార్లమెంట్‌లో కేంద్ర మంత్రిని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన సానుకూల తీర్పు నేపథ్యంలో పర్యావరణ అనుమతుల జారీకి ఎలాంటి అడ్డంకులు లేవని ముఖ్యమంత్రి వివరించారు. రైతుల ప్రయోజనాలు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న అనుమతులను వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుపై ఇప్పటికే రూ. 36,437 కోట్లు, డిండి ఎత్తిపోతల పథకంపై రూ. 3,187 కోట్లు, సీతమ్మ సాగర్ ప్రాజెక్టుపై రూ. 1,835 కోట్లు, గౌరవెల్లి ప్రాజెక్టుపై రూ. 1,350 కోట్ల మేర రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అనుమతుల జాప్యం కారణంగా నిర్మాణ పనులు నిలిచిపోయి ప్రాజెక్టుల వ్యయం గణనీయంగా పెరుగుతోందని వివరించారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు తాగునీటి అవసరాలు కూడా తీరుతాయని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగానికి ఎంతో కీలకమైన ఈ ప్రాజెక్టులను ఆలస్యం చేయకుండా పర్యావరణ అనుమతులు జారీ చేసి పనులు పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఏర్పడిన అనుకూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. రాష్ట్రాభివృద్ధి, వ్యవసాయ రంగ ప్రగతికి ఈ ప్రాజెక్టులు అత్యంత కీలకమని సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, వేమ్ నరేందర్ రెడ్డి, డాక్టర్ మల్లు రవి, రామసహాయం రఘురాం రెడ్డి, పోరిక బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, డాక్టర్ కడియం కావ్య, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సమ్మక్క సాగర్‌పై హరీశ్ రావు ప్రశ్నలు

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, ఆగస్టు 5 (మనప్రజాప్రతినిధి): సమ్మక్కసారక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన అంశంపై తెలంగాణ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని మాజీ మంత్రి, అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ప్రశ్నలు సంధించారు. ప్రాజెక్టుకు సంబంధించి వస్తున్న వార్తలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కర్ణాటకలో ముగ్గురు ముఖ్యమంత్రుల మధ్య జరిగిన సమావేశంలో గోదావరి జలాల అంశంపై ఎలాంటి చర్చ జరిగిందని హరీశ్ రావు ప్రశ్నించారు. ఆ సమావేశంలో తెలంగాణ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారో వెల్లడించాలని కోరారు. 47 టీఎంసీల సామర్థ్యంతో ప్రతిపాదించిన సమ్మక్కసారక్క సాగర్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల కోసం వదులుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అంగీకరించిందంటూ వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ వార్తల్లో వాస్తవం ఉందా లేదా అన్న విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు సంబంధించిన సాగునీటి ప్రాజెక్టులు, నీటి హక్కుల విషయంలో ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలని హరీశ్ రావు అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే నిర్ణయాలు తీసుకుంటే ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని పేర్కొన్నారు. నీటి హక్కుల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతి నిర్ణయం ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. అయితే హరీశ్ రావు చేసిన ఈ ఆరోపణలు, ప్రశ్నలపై తెలంగాణ ప్రభుత్వం నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉంది. ప్రస్తుతం ఇవి రాజకీయ ఆరోపణలుగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ వివరణ కోసం రాజకీయ వర్గాలు ఎదురుచూస్తున్నాయి.

# మూసారంబాగ్ వంతెన... నల్గొండ ఎక్స్‌రోడ్స్ ఫ్లైఓవర్ పనుల సమీక్ష

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, ఆగస్టు 5 (మనప్రజాప్రతినిధి): మూసారంబాగ్ హై లెవల్ బ్రిడ్జి, నల్గొండ ఎక్స్‌రోడ్స్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ రంగ సంస్థలు, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ బుధవారం పరిశీలించారు. మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక అలా తదితర ఉన్నతాధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. మూసీ నదిపై రూ. 52 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మూసారంబాగ్ హై లెవల్ బ్రిడ్జి పనులను పరిశీలించిన అధికారులు వంతెన నిర్మాణం, రైలింగ్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. అంబర్‌పేట్ వైపు అప్రోచ్ రోడ్డు, మలక్‌పేట్ వైపు రిటైనింగ్ వాల్, అప్రోచ్ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని వివరించారు. మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. అనంతరం రూ. 620 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నల్గొండ ఎక్స్‌రోడ్స్ ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. ఈ ఫ్లైఓవర్ పూర్తయితే నల్గొండ ఎక్స్‌రోడ్స్ జంక్షన్ నుంచి ఒవైసీ ఆసుపత్రి జంక్షన్ వరకు సిగ్నల్ రహిత రాకపోకలు అందుబాటులోకి వస్తాయని అధికారులు వివరించారు. నల్గొండ ఎక్స్‌రోడ్స్, చాంచల్‌గూడ, సైదాబాద్, సంతోష్‌నగర్, ఐఎస్ సదన్, ఒవైసీ ఆసుపత్రి ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలకు ఇది గణనీయమైన పరిష్కారం చూపుతుందని తెలిపారు. ఫ్లైఓవర్‌కు సంబంధించిన ప్రధాన ర్యాంపులు, గిర్డర్లు, స్లాబులు, బిటి రోడ్డు పనులు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం రోడ్డు మార్కింగ్, దిశా సూచిక బోర్డులు, పెయింటింగ్, సైడ్ ర్యాంపులు, సర్వీస్ రోడ్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మిగిలిన పనులను అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని మంత్రులు సూచించారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయితే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడంతో పాటు ప్రయాణ సమయం తగ్గి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని మంత్రులు పేర్కొన్నారు. నగర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన రవాణా వ్యవస్థను అందించడమే లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ తనిఖీ సందర్భంగా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు నిర్మాణ పనుల పురోగతి, మిగిలిన పనుల గడువులు, నాణ్యతా ప్రమాణాలపై మంత్రులకు వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేసి రెండు ప్రాజెక్టులను వీలైనంత త్వరగా ప్రారంభించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రులు ఆదేశించారు.

# గోదావరి జలాలపై హరీశ్ రావు విమర్శలు

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, ఆగస్టు 5 (మనప్రజాప్రతినిధి): గోదావరి నదిపై తెలంగాణ చేపట్టిన ప్రాజెక్టులను ఎప్పుడూ అడ్డుకోలేదని చెబుతూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. తమ్మిడిహట్టి, సమ్మక్క సాగర్, సీతమ్మ సాగర్ ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోదావరి నది నిర్వహణ మండలి (జీఆర్ఎంబీ)కి లేఖ రాశారని ఆయన విమర్శించారు. తెలంగాణకు అత్యంత కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని హరీశ్ రావు పేర్కొన్నారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాను తగ్గించే చర్యలను ప్రజలు సహించరని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో నీటి హక్కుల కోసం ప్రజలు ఎన్నో ఉద్యమాలు చేశారని ఆయన గుర్తు చేశారు. ఆ పోరాటాల ఫలితంగా లభించిన హక్కులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగితే మౌనంగా ఉండే ప్రసక్తే లేదని హరీశ్ రావు హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర హక్కులను కాపాడేందుకు అవసరమైన ప్రతి చర్య తీసుకుంటామని తెలిపారు. గోదావరి జలాల వినియోగంలో తెలంగాణ హక్కులను పరిరక్షించడంలో ఎలాంటి రాజీ ఉండదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే చర్యలను ప్రజల సహకారంతో సమర్థంగా ఎదుర్కొంటామని పేర్కొన్నారు. అయితే హరీశ్ రావు చేసిన ఈ ఆరోపణలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేదా సంబంధిత అధికారుల నుంచి అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది. ఈ అంశం అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించినందున సంబంధిత సంస్థల నిర్ణయాలు కీలకంగా మారనున్నాయి.

# పొగాకు రైతులకు జగన్ భరోసా

మెదటి పేజీ తరువాయి



అన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన నిలబడి పోరాడుతామని భరోసా కల్పించారు. పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ధరల సమస్య, మార్కెటింగ్ ఇబ్బందులు, పంట వ్యయాలు పెరగడం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. జగన్ పర్యటనకు దేవరపల్లిలో పెద్ద సంఖ్యలో రైతులు, పార్టీ కార్యకర్తలు హాజరైనట్లు వైఎస్సార్సీపీ తెలిపింది. రైతుల సమస్యల పరిష్కారానికి పార్టీ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు వెల్లడించారు. అయితే రైతుల సమస్యలు, ధరల అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది. రైతులకు గిట్టుబాటు ధర కల్పనపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై వ్యవసాయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## విశాఖ ఎకనామిక్ రీజియన్‌కు...రూ.9.50 లక్షల కోట్ల లక్ష్యం




అమరావతి, ఆగస్టు 5 (మనప్రజాప్రతినిధి): విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. బుధవారం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో సీఎం పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాంతంలోని ప్రతి జిల్లాను పారిశ్రామిక, ఆర్థిక, పర్యాటక, మౌలిక సదుపాయాల పరంగా సమానంగా అభివృద్ధి చేసేలా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో వివిధ రంగాలకు చెందిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల ద్వారా మొత్తం రూ.9.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందులో ప్రభుత్వ రంగం ద్వారా రూ.3.50 లక్షల కోట్ల పెట్టుబడులు, ప్రైవేట్ రంగం ద్వారా రూ.5.50 లక్షల కోట్ల పెట్టుబడులు సమీకరించేలా స్పష్టమైన రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులను కోరారు. ప్రతి ప్రాజెక్టుకు గడువులు, అమలు విధానం, పెట్టుబడుల సమీకరణ వ్యూహాన్ని ముందుగానే ఖరారు చేయాలని సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కృత్రిమ మేధ ఆధారిత డేటా సెంటర్ల ఎకోసిస్టమ్‌ను విశాఖ ప్రాంతంలో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అదే విధంగా పోర్టు ఆధారిత పరిశ్రమలు, హైడ్రోజన్ ఉత్పత్తి, క్లీన్-టెక్ ఎనర్జీ, గ్రీన్ ఇండస్ట్రీస్, ఆధునిక తయారీ రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించేలా ప్రపంచ స్థాయి మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పర్యాటక రంగాన్ని కూడా విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిలో ప్రధాన భాగంగా పరిగణించాలని సీఎం సూచించారు. సముద్రతీర ప్రాంతాల అభివృద్ధి, పర్యాటక కేంద్రాల ఆధునికీకరణ, రహదారులు, విమానాశ్రయాలు, పోర్టులు, రైల్వే అనుసంధానాన్ని బలోపేతం చేసి అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు అభివృద్ధి చేయాలని ఆదేశించారు. మూలపేట పోర్టు నుంచి రాజమహేంద్రవరం అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు అభివృద్ధి కార్యక్రమాలను వీఈఆర్‌లో భాగంగా తీసుకుని ముందుకు సాగాలని పేర్కొన్నారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి వల్ల భారీ స్థాయిలో పరిశ్రమలు ఏర్పడి లక్షలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. పారిశ్రామికీకరణతో పాటు సేవారంగం, లాజిస్టిక్స్, సమాచార సాంకేతిక రంగాలు కూడా వేగంగా అభివృద్ధి చెందేలా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెట్టుబడిదారులకు అవసరమైన అనుమతులు, భూసేకరణ, విద్యుత్, నీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జీ. సాయిప్రసాద్‌తో పాటు ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఇంధనంగా మార్చే దిశగా సమగ్ర కార్యాచరణ రూపొందించి, నిర్ణీత గడువుల్లో అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ప్రాజెక్టు అమలుతో ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, పారిశ్రామికాభివృద్ధి, ఎగుమతుల పెరుగుదలతో పాటు అంతర్జాతీయ పెట్టుబడిదారులకు విశాఖ అత్యంత ఆకర్షణీయ గమ్యస్థానంగా మారుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

## గుజరాత్‌లో చండీపుర వైరస్ కలకలం





ఆగస్టు 5 (మనప్రజాప్రతినిధి): గుజరాత్‌లో చండీపుర వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తోంది. ఈ వైరస్ బారినపడి ఇప్పటివరకు 22 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. ప్రస్తుతం మరో ఏడుగురు చిన్నారులు రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టగా, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. రాష్ట్రంలో నమోదైన 184 అనుమానిత కేసుల్లో 35 మందికి చండీపుర వైరస్ సోకినట్లు పరీక్షల్లో నిర్ధారణ అయిందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ప్రఫుల్ పన్సేరియా తెలిపారు. మరో 11 మంది నమూనాల పరీక్షా ఫలితాలు రావాల్సి ఉన్నాయని వెల్లడించారు. గాంధీనగర్, సబర్‌కాంతహిమ్మత్‌నగర్, పటాన్, రాజ్‌కోట్, భావ్‌నగర్ ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న చిన్నారులకు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ప్రత్యేక వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు ఆరుగురు చిన్నారులు కోలుకుని ఆసుపత్రుల నుంచి డిశ్చార్జ్ అయినట్లు వివరించారు. చండీపుర వైరస్ నిర్ధారణ అయిన వారంతా 15 ఏళ్లలోపు చిన్నారులేనని మంత్రి తెలిపారు. ఈ వైరస్ ఒకే గ్రామం లేదా జిల్లాకు పరిమితం కాలేదని, గుజరాత్‌లోని పలు ప్రాంతాల నుంచి కేసులు నమోదవుతున్నాయని వెల్లడించారు. దీంతో వైరస్ వ్యాప్తిని కట్టడి చేసేందుకు వైద్య, ఆరోగ్య శాఖ బృందాలు క్షేత్రస్థాయిలో నిఘా పెంచాయని, దోమలు, ఇసుక ఈగల నివారణ కోసం విస్తృతంగా పురుగుమందులు పిచికారీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మి భయాందోళనలకు గురికావద్దని ఆరోగ్య శాఖ సూచించింది. పిల్లల్లో అధిక జ్వరం, వాంతులు, మూర్ఛ, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా సమీప ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. ప్రారంభ దశలోనే వైద్య చికిత్స అందితే ప్రాణాపాయం తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. చండీపుర ఎన్సెఫలైటిస్ ఒక అరుదైన వైరల్ వ్యాధి. ఇది ప్రధానంగా ఇసుక ఈగల ద్వారా వ్యాపించి మెదడులో వాపుకు కారణమవుతుంది. ఈ వైరస్‌ను 1965లో మహారాష్ట్రలోని నాగ్‌పూర్ జిల్లా చండీపుర గ్రామంలో తొలిసారిగా గుర్తించారు. ముఖ్యంగా 15 ఏళ్లలోపు పిల్లలపై ఈ వైరస్ తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. సకాలంలో చికిత్స అందకపోతే పరిస్థితి వేగంగా విషమించే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం చండీపుర వైరస్‌కు ప్రత్యేక టీకా లేదా నిర్దిష్ట యాంటీవైరల్ ఔషధం అందుబాటులో లేదు. అందువల్ల లక్షణాలను బట్టి సహాయక చికిత్సే ప్రధాన మార్గంగా వైద్యులు పేర్కొంటున్నారు. వైరస్ వ్యాప్తిని నియంత్రించేందుకు పరిసరాల పరిశుభ్రత, ఇసుక ఈగల నియంత్రణ, పిల్లలను కీటకాల కాట్ల నుంచి రక్షించడం, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం వంటి జాగ్రత్తలు పాటించాలని ఆరోగ్య శాఖ ప్రజలకు సూచించింది.

## ప్రాంతీయ ఆసుపత్రిలో పేదలకు చుక్కలు చూపిస్తుంద్రు



మిర్యాలగూడ ఆగస్టు 5 ప్రజాప్రతినిధి న్యూస్:మిర్యాలగూడ ప్రాంతీయ ఆసుపత్రి లో పేద ప్రజలకు సరైన వైద్యం అందక చుక్కలు చూపిస్తున్నారని పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బుధవారం జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మిర్యాలగూడ చుట్టు ప్రక్కన ప్రాంతాలలో ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల వారు ఉండటం వల్ల ఎలాంటి వైద్యం కోసం అయినా ప్రాంతీయ ఆసుపత్రికి రావడం జరుగుతుందని అలాంటి వారిని టెస్టుల పేరుతో ప్రవేటు సిబ్బంది ద్వారా వేరే హాస్పటల్ కి రిఫర్ చేస్తున్నారని, గర్భిణీ స్త్రీలు ఎమర్జెన్సీ అని వస్తే డాక్టర్లు లేరు అని ప్రైవేటు ఆసుపత్రులకు ఎంకరేజ్ చేస్తున్నారని వాపోయారు. ఇందులో పని చేస్తున్నటువంటి డాక్టర్లు సమయపాలన పాటించకపోగా వారి ప్రైవేట్ క్లినిక్ లో ఎక్కువగా గడుపుతున్నారని వాపోయారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్లపై చర్యలు తీసుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి వన్ టౌన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బంటు గిరి,కొంగరి వెంకటరమణ, మూల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు బంటు సైదులు, రేపాల పురుషోత్తం రెడ్డి, చిలుకూరి శ్యామ్,చిల్లంచర్ల అభి,కంచు కొమ్ముల వేణు, నక్క రవి, వెంకటేశ్వర్లు,మోదాల అశోక్,మహిళ మోర్చా అధ్యక్షురాలు కవితా రెడ్డి,ఎస్సి మోర్చా అధ్యక్షులు కోడి ప్రవీణ్ బంటు శివ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు




మిర్యాలగూడ ఆగస్టు 5 ప్రజాప్రతినిధి న్యూస్:మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు యు డి ఐ డి కేంద్రాన్నినల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ఐఏఎస్ మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సంయుక్తంగా ప్రారంభించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే ఆసుపత్రిలోని యూడీఐడీ కేంద్రాన్ని పరిశీలించి వైద్యాధికారులతో కేంద్రం పనితీరు దివ్యాంగులకు అందించనున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు దివ్యాంగులకు ప్రభుత్వ సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో యూడీఐడీ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని, అర్హులైన ప్రతి దివ్యాంగుడికి వేగవంతంగా గుర్తింపు కార్డులు జారీ చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమణారెడ్డి మిర్యాలగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణగారు, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్మున్సిపల్ కమిషనర్ శ్రీజా రెడ్డి డి ఎం హెచ్ ఓ ఆసుపత్రి వైద్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బ్లాక్ స్పాట్లు ప్రమాదకర కూడళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలిన



మిర్యాలగూడ ఆగస్టు 5 ప్రజాప్రతినిధి న్యూస్ :జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ బుధవారం జిల్లాలోని ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్స్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్. హెచ్ 02,ఎన్. హెచ్ 167లో గల తరచూ ప్రమాదాలు జరుగు బ్లాక్ స్పాట్స్ అయినా వెల్‌కమ్ టూ మిర్యాలగూడ జంక్షన్, నందిపాడు ఎక్స్ రోడ్డు, చిల్లాపురం క్రాస్ రోడ్డు, చింతపల్లి క్రాస్ రోడ్డు, జంకుతాడా రోడ్డు, మిర్యాలగూడ అప్రోచ్ రోడ్డు ప్రాంతాలను సందర్శించి అక్కడ తరచూ ప్రమాదాలు జరగడానికి గల కారణాలను సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రమాదాలు ఎక్కువగా జరగడానికి ప్రధాన కారణాలు అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, ప్రమాదకర ఓవర్‌టేకింగ్, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, రహదారి కూడళ్ల వద్ద స్పష్టమైన హెచ్చరిక బోర్డులు లేకపోవడం, రోడ్ మార్కింగ్‌లు చెరిగిపోవడం, అక్రమ పార్కింగ్, రాత్రి వేళల్లో తగిన వెలుతురు లేకపోవడం, రహదారులపై అనధికారిక ప్రవేశాలు వంటి అంశాలని ఎస్పీ గుర్తించారు. పరిశీలన సందర్భంగా ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు ఎస్పీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, జీబ్రా క్రాసింగ్‌లు, సెంటర్ లైన్లు, రోడ్ మార్కింగ్‌లకు రీ-పెయింటింగ్, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు, బారికేడింగ్, రిఫ్లెక్టివ్ హెచ్చరిక బోర్డులు, దిశా సూచికలు, క్యాట్ ఐస్ ఏర్పాటు వంటి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే అన్ని జంక్షన్ల వద్ద అక్రమ పార్కింగ్ పూర్తిగా తొలగించి వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, ట్రాఫిక్, పోలీసు మరియు ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రమాదకర ప్రాంతాల్లో ఉన్న లోపాలను వెంటనే గుర్తించి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో అనవసర జంక్షన్లు, అనధికారిక కట్స్ సాధ్యమైనంత వరకు మూసివేయడం, అవసరమైన చోట మాత్రమే నియంత్రిత యూ-టర్న్‌లు కల్పించడం, ప్రమాదకర కూడళ్ల వద్ద ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని అధిక సంఖ్యలో నియమించి వాహనాల రాకపోకలను నియంత్రించడం, ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించడం, రద్దీ సమయాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని, వాహనదారులు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం, నిర్లక్ష్యంగా ఓవర్‌టేకింగ్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీసు శాఖతో పాటు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరితగతిన ఏర్పాటు చేసి ప్రజల ప్రాణ రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో మిర్యాలగూడ ఇంచార్జ్ డిఎస్పీ రవి,సీఐ లు పి. ఎన్. డి ప్రసాద్, సోమనర్సయ్య, నాగభూషణ్,నాగరాజు ఎస్ ఐ లక్ష్మయ్యడి టి ఆర్బి ఇంచార్జ్ రిటైర్డ్ సీఐ అంజయ్య సంబంధిత రోడ్డు భద్రత అధికారులు ఆర్ అండ్ బీపంచాయతీ రాజ్ ఎక్సైజ్,ట్రాన్స్ ఫోర్ట్ అధికారులు,మరియు స్థానిక ప్రజలు, ఇతర అధికారులు పాల్గొన్నారు

## సి వి కా పౌల్ట్రీ ఫార్మ్ ఎదుట గ్రామస్తుల నిరసన



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 05:చేగుంట మండలం పెద్ద శివనూర్ .గ్రామం లో గల సి వి కా పౌల్ట్రీ ఫార్మ్ వల్ల గ్రామం లో దుర్వాసన ఈగలు,పెరిగిపోయాయని పెద్ద శివునూర్ గ్రామస్తులు సర్పంచ్ నర్సింలు ఆధ్వర్యంలో పౌల్ట్రీ ఫార్మ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, సర్పంచ్ నర్సిములు మాట్లాడుతూ గ్రామ శివారులోని సీవీకే పౌల్ట్రీ ఫార్మ్ వల్ల గ్రామంలోకి దుర్వాసన రావడంతో పాటు గ్రామం మొత్తం ఈగలు వ్యాపిస్తున్నాయని వాపోయారు. గత వర్షాకాలంలో సైతం గ్రామంలో విపరీతంగా ఈగలు పెరిగి పోయాయని పలువురు అనారోగ్యం బారిన పడ్డారని ఆరోపించారు. వెంటనే పరిశ్రమ నిర్వాహకులు దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోవాలని లేదంటే పౌల్ట్రీ ఫార్మ్ ను మూసివేయాలని పేర్కొన్నారు. మూడు గంటల పాటు నిరసన వ్యక్తం చేయగా పౌల్ట్రీ ఫామ్ కు సంబంధించిన నిర్వాహకులు ఎవరూ లేకపోవడంతో రెండు రోజుల తర్వాత నిర్వాహకులు గ్రామస్తులతో మాట్లాడుతామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింలు, ఉప సర్పంచ్ మల్లేశం నాయకులు సురేందర్, అప్పాల శేఖర్, ప్రశాంత్ నాగరాజు శ్రీనివాస్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 05,:చేగుంట పట్టణ కేంద్రం లోని కస్తూర్బా పాఠశాలలో చేగుంట ఎస్ ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సులో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని , డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, ఆన్లైన్ యాప్ ద్వారా జరిగే మోసాలపై అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే మీకు ఏమైనా అనుమనస్పద ఘటనలు ఎదురైతే వెంటనే100కు కాల్ చేయాలనీ అన్నారు,. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ 2 బిక్యనాయక్, కళాశాల ప్రిన్సిపల్ , అధ్యాపకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూయజమానులకు చెక్కులు అందజేసిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



మనప్రజాప్రతినిధి//మేడ్చల్:సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూమి ఇచ్చిన అల్వాల్ భూయజమానులకు చెక్కులు అందజేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.బుధవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్లో సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు రాజీవ్ రహదారి నిర్మాణానికి 2264 చదరపు గజాల స్థలాన్ని ఇచ్చిన అల్వాల్ భూయాజమానులకు డిఆర్ఓ మాలతితో కలిసి అదనపు కలెక్టర్ 33 కోట్ల రూపాయల పరిహార నిధుల చెక్కును అందజేసారు.అనంతరం ప్రత్యేక భూసేకరణ అధికారి మాలతి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నఈ ప్రాజెక్టులో భాగంగా అల్వాల్లోని స్థలానికి సంబంధించి ఇటీవల జరుగుతున్న అసత్య ప్రచారాలను మరియు తప్పుడు ఆరోపణలను వ్యతిరేకిస్తున్నానన్నారు. చట్టబద్ధమైన ప్రక్రియలు మరియు రికార్డులను పక్కనబెట్టి, సర్వే నంబరు 168 భూమి పై ఎలాంటి ఆధారాలు లేకుండా నిరాధార వార్తలను ప్రజలకు చేరవేయకూడదని స్పష్టం చేసారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:సమీకృత జిల్లా కలెక్టరేట్ లోనీ ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి బుధవారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసి గోడౌన్ రూం సీల్ ను, సీసీ కెమెరాల పని తీరును పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేసి భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజు, డిటి అన్సారీ, ఆర్ అండ్ బి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాల్లో ఘనంగా చిన్నారుల అన్నప్రాశన!



మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి: తేదీ 5 8 2026 బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని 12వ వార్డులో 'తల్లిపాల మహోత్సవ' కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్నారుల అన్నప్రాశన కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ కందుకూరి గీత బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు శాస్త్రోక్తంగా అన్నప్రాశన చేయించి, వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలే శ్రీరామరక్ష అని కౌన్సిలర్ పేర్కొన్నారు. నవజాత శిశువులకు తల్లిపాలు అందించడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరిలో అవగాహన ఉండాలని ఆమె సూచించారు.ఈ వేడుకలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ జాకియా, అంగన్వాడీ టీచర్ ప్రభుల రాణితో పాటు వార్డు ప్రజలు, స్థానిక నాయకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆరూరు గ్రామంలో పోచమ్మ తల్లికి బోనాలు



సదాశివపేట మండలం ఆగష్టు 05 (మనప్రజాప్రతినిధి ):సదాశివపేట మండలంలోని ఆరూరు గ్రామంలో పోచమ్మ తల్లికి బోనాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని అమ్మవారి బోనం ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలను కలిగి ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు.గ్రామంలోని ప్రతి ఇంటిలోని మహిళలు అమ్మవారికి బోనాలు గ్రామంలోని మహిళలందరూ ఊరేగింపుగా పోచమ్మ తల్లికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకోవడం జరిగింది.జోగిని సాయి ప్రియ శివశక్తులు అవతారంతో అందర్నీ ఆకర్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, సర్పంచ్ నాయికోటి లావణ్య మధు, ఉపసర్పంచ్ విట్టల్, వార్డు మెంబర్లు నాగేష్, భరత్, రమేష్, అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జున్, మాజీ ఎంపిటిసి శివకుమార్, లలిత, గ్రామ పెద్దలు రాఘవేందర్, బాలయ్య, లక్ష్మణ్ గౌడ్, డాక్టర్ రాజకుమార్, సంగమేశ్వర్, నర్సింలు, కృష్ణ, రమేష్, మానయ్య, నారాయణ గౌడ్గ్రామంలోని పెద్దలు యువకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువులో రాణించాలి



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా.:ఖమ్మం జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ నాణ్యమైన బోధన అందించాలి ఖమ్మం నగరంలోని రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖమ్మం విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల శ్రేయస్సు, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.బుధవారం ఖమ్మం కార్పోరేషన్ పరిధి రాజేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి వారి చదువులు, భవిష్యత్ లక్ష్యాలు, అభిరుచుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానం, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనీఫామ్స్ ప్రతి విద్యార్థికి అన్ని సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూలి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదువులో రాణించాలని అన్నారు. సమయాన్నీ వృదా చేయకుండా ఉన్న సమయాన్నీ వినియోగించుకుంటూ చదువుతో పాటు క్రీడలలో శ్రద్ధ కనబర్చి విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవాలనే లక్ష్యంతో కృషి చేయాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ హితబోధ చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు2

# నీటి సంరక్షణ ఇంకుడు గుంతలతోనే సాధ్యం



మనప్రజాప్రతినిధి// ఖమ్మం జిల్లా:ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ భూగర్భ జల నీటిమట్టాన్ని పెంపొందించే చర్యలు చేపట్టండి ముదిగొండ మండలం యడవల్లి లక్ష్మీపురం గ్రామంలో బైక్ పై ప్రయాణించి సామాజిక ఇంకుడు గుంతలు, పంట కుంటల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం, ముదిగొండ,ఆవర్షపు ప్రతీ నీటి చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే దిశగా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.బుధవారం మధిర నియోజకవర్గం మదిగొండ మండలం యడవల్లి లక్ష్మీపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ బైక్ పై ప్రయాణించి పంట పొలాల్లో నీటి కుంటలు, పంట కుంటలు, ఊట కుంటలు, గ్రామంలో నిర్మించే సామాజిక ఇంకుడు గుంతలు, ఫాం పాండ్, నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి వర్షపు ప్రతీ నీటి చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ఇంకుడు గుంతలు ఊట కుంటలు (పర్కొలేషన్ ట్యాంకు లు), పంట కుంటలు (ఫార్మ్ పాండ్స్), బోర్బావుల రీఛార్జ్ నిర్మాణాలను విసృ తంగా చేపట్టాలని ఆదేశించారు. ఫార్మ్ పాండ్స్ వల్ల భూగర్భ జలాలు పెరగడంతో పాటు రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని, అర్హులైన రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో ఫార్మ్ పాండ్స్, బోర్ బావుల రీచార్జ్ పనులు చేపట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు బోర్ బావుల రీచార్జ్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూగర్భ జలాల పెంపు, నీటి వృథా నివారణపై ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో అధికారులు స్థానిక సర్పంచ్ ఇతర వార్డు సభ్యులు, ఎల్నినో వాతావరణ పరిస్థితుల గురించి ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతీ గ్రామపంచాయతీలో నిర్దేశిత లక్ష్యం మేరకు పంట కుంటలు, ఇంకుడు గుంతలు నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సరైన పంట విత్తనాలు ఎలా ఎంపిక చేసుకోవాలో రైతులకు వివరించాలన్నారు. వాన నీటి సంరక్షణ చర్యలలో భాగంగా పంట కుంటలు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుంటే కలిగే ప్రయోజనాలు ప్రజలు, రైతులకు తెలియ జేయాలన్నారు. వర్షపు నీటిని సంరక్షించుకునే పద్ధతులను విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గ్రామాలలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చేపట్టే చర్యలలో భాగంగా ప్రత్యామ్నాయ నీటి వనరులను గుర్తించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న వీఓ భవనం పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆధికారులను కలెక్టర్ ఆదేశించారుఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ముదిగొండ తహసీల్దారు రవి కుమార్, ఎంపిడివో విజయ, గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి స్వాతి, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవం



సదాశివపేట మండల ఆగష్టు 05 (మనప్రజాప్రతినిధి ):సదాశివపేట పట్టణంలోని పాతకేరిలో పద్మశాలి సేవాసంఘం అధ్యక్షుడు చిల్వేరి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి ఎమ్మెల్యే తనయుడు చింతా సాయినాథ్, చేనేత సహకార సంఘం చింతా గోపాల్, అశోక్, కరుణాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పద్మశాలి కులబాంధవులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని మేకలను బలి ఇచ్చి, వస్త్రాలు సమర్పించి, ఓడి బియ్యాన్ని సమర్పించారు. అనంతరం బోనాలను దుర్గాభవాని ఆలయం వరకు డప్పు చప్పుళ్లు, మేళతాళాలు, వాయిద్యాలు, ఆటపాటల నడుమ భారీ ఊరేగింపుగా తీసుకెళ్లి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ న్యాలం అర్జున్ ఫణిక్రిష్ణ, పద్మశాలి సేవాసంఘం అధ్యక్షుడు చిల్వేరి రవి, ప్రధాన కార్యదర్శి కొంగరి ప్రభు, ఉపాధ్యక్షుడు మేకల జనార్ధన్, ప్రచార కార్యదర్శి సోమ శంకర్, ముఖ్య సలహాదారులు చిల్వేరి వెంకటేశం, రుమాండ్ల రాజు, నెల్లి క్రిష్ణ, మధునాల శివాజి, అమృతం స్వామి, బిజ్జరాజు, కార్యవర్గ సభ్యులు పద్మ మాణిక్యం,మాదాసు రాజు, పరమదాసు, జగన్నాథం, కొంగరి నర్సింలు, ఇమ్మడిశెట్టి గోపాల్ తదితరులు, పద్మశాలి కులబాంధవులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం కొండపాక మండల కేంద్రం లోని రాంపల్లి గ్రామం లోని అంగన్వాడీ కేంద్రం లో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామపంచాయతీ సెక్రటరీ అనిల్,అంగన్వాడి టీచర్ కవిత మాట్లాడుతూ తల్లి పాలలోని పోషక పదార్థాల గురించి వివరిస్తూ తల్లిపాలు పిల్లల ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని తెలియజేస్తూ పిల్లలకు అక్షరాభ్యాసం గర్భిణీ స్త్రీ లకు శ్రీమంత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నపిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీ లు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత పై కళా ప్రదర్శన తొ అవగాహన



మన ప్రజా ప్రతినిధి కొండపాక/కుకునూరు పల్లి మండల్ : సిద్ధిపేట జిల్లా కలెక్టర్,జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బిజ్జూరి రవి కుమార్ ఏడి /డిపిఆర్ఓ ఆదేశాల మేరకు కుకునూర్ పల్లి మండలం కేంద్రం లోని వెంకటాపూర్ గ్రామం లోసీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలి అని గ్రామ సర్పంచ్ అన్నారు.కార్యక్రమం లో పరిసరాల పరిశుభ్రత పైప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల పై వర్షాకాలంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలపై రోడ్డు భద్రత నియమాలపై కళా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి,పాలకవర్గం గ్రామ ప్రజలు కళాకారులు పిల్లిట్ల శ్యామ్ సుందర్ (టీం లీడర్),ససువాల కనకయ్య, గెంటే హరిప్రసాద్,పిన్నింటి రత్నం, పన్నీరు శ్రీనివాస్,ఎల్ల సిద్దులు,బండారు నర్సింలు,చేదిరి పద్మ,సల్ల మమత తదితరులు పాల్గొన్నారు

# ఉచిత విద్యతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



నేరేడుచర్ల.. (మనప్రజాప్రతినిది దినపత్రిక):తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.నీరజ అన్నారు. బుధవారం నాడు విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ఉచిత నోటు పుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఇంటర్ విద్యలో ప్రభుత్వం ఎన్నో మార్పులు తీసుకొస్తుంది అన్నారు. ఉచిత విద్యతోపాటు ఇంకా ఎన్నో సౌకర్యాలు, వసతులు కల్పించడం గర్వకారణం అన్నారు.దీంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తుండగా ఈ సంవత్సరం నుంచి నోటు పుస్తకాలు కూడా ఉచితంగా పంపిణీ చేయడం విద్యార్థులకు ఒక వరం లాంటిది అన్నారు.ఇంకా రాబోయే రోజుల్లో విద్యార్థులకు అందరికీ ఉచిత ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ముఖ్యమంత్రి మరియు తెలంగాణ విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గి పిల్లలు ఉన్నత చదువులు చదువుకోడానికి మంచి అవకాశాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇటు విద్యార్థులు అటు తల్లిదండ్రులు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత విద్యతోపాటు వసతులను, సౌకర్యాలను సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జానకి రామ్ రెడ్డి అధ్యాపకులు ప్రణతి వెంకన్న శ్రీనివాసులు సునీత నరేందర్ ప్రసాద్ అంజయ్య వీరు వెన్నెల అపర్ణ వీరేష్ సిబ్బంది అన్వేష్ వెంకన్న దుర్గయ్య ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో అన్నదాతలకు అండగా ఉండండి



నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి దినపత్రిక ):ఈ సీజన్లో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, తీవ్రమైన మానసిక ఆర్థిక ఇక్కట్లలో ఉన్న వారికి పోలీస్ డిపార్ట్మెంట్ వారు తమ పూర్తి సహాయ సహకారాలు వారి కోసం వెచ్చించాలని బి.ఆర్.ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో నేరేడుచర్ల మండల వ్యాప్తంగా రైతులకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్లు కాపరువైరు ఇతరత్రా పరిమట్లను కొందరు దొంగిలించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎస్సై గోపాల రెడ్డికి ప్రతిపత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ....ఎల్ నీనో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఒకపక్క రైతులను వెంటాడుతున్నాయని మరోపక్క మోటార్లు కాలిపోతున్నాయి ఇంకొకపక్క చిల్లర దొంగలు రైతులకు చెందిన ట్రాన్స్ఫార్మర్ల పరికరాలు పెడుతున్నారని ఈ పరిస్థితుల్లో వారి కాపాల్సిన బాధ్యత సమాజం పైన పోలీసులు పైన ఉండదని దొంగతనాలు వృత్తిగా చేసుకొని జీవించేవారు కూడా రైతుల పట్ల తగు రీతిలోనే వ్యవహరించాలని తమ వ్యక్తిగతమైన దురలవాట్లు తీర్చుకునేందుకు రైతులను బలి చేయవద్దని, ప్రతిరోజు పత్రికల ద్వారా సోషల్ మీడియా ద్వారా రైతుల ట్రాన్స్ఫార్మర్లు దొంగతనానికి గురి అయ్యాయని వార్తలు చదువుతుంటే కడుపు దహించుకుపోతుందని, ఆరుగాలు క్షమించి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు అధిక వడ్డీలు ప్రకృతి వైపరీత్యాలు పంట కొనే నాథుడు లేక గిట్టుబాటు ధర రాక అన్ని ఇతి బాధలను ఎదుర్కొని దేశానికి తిండి పెట్టే రైతన్నల పట్ల దయ జాలి సానుభూతితో వ్యవహించాలని ఆయన హితవు పలికారు ఈ కార్యక్రమం లో కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు రైతు నాయకులు రాం రెడ్డి అంబటి నాగయ్య కంపసాటి రాంమూర్తి అంబటి మాదవి మాతంగి శేఖర్ అరె శ్రీకాంత్ షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి కమిషనర్‌ను కోరిన పరమేశ్వర్‌రెడ్డి



మనప్రజాప్రతినిధి//వేంద్చల్: కాప్రా, మల్లాపూర్ ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కోరారు. బుధవారం ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని పరమేశ్వర్‌రెడ్డి పలు కాలనీవాసులతో పాటు కలిసి ఉప్పల్ జోన్ (ఎంఎంసీ) పరిధిలోని పలు ప్రాంతాలలో అభివృద్ధి పనులకు నిధుల మంజూరు చేయాలని వినతిపత్రం అందచేశారు.కాప్రా, మల్లాపూర్, ఇతర ప్రాంతాల ప్రజల తరఫున అత్యవసర అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేసి, పరిపాలనా అనుమతులు ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రిని పరమేశ్వర్‌రెడ్డి కోరారు. ఈ పనులతో రహదారి అనుసంధానాన్ని మెరుగుపరచడం, రోడ్డు భద్రతను పెంచడం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించడంతో పాటు సంబంధిత అధికారులకు ఆదేశాలు సైతం జారీ చేశారు.

# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ





మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల, జనగామ:జనగామ నియోజకవర్గం.జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా చేర్యాల ఆరవ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వైస్ చైర్మన్ శ్రీమతి మేడిశెట్టి ఉమా శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,నవజాత శిశువుకు జననం అనంతరం వెంటనే ముర్రుపాలు (కొలస్ట్రం) పట్టించడం అత్యంత అవసరమని తెలిపారు.ముర్రుపాలు శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడంతో పాటు సంపూర్ణ పోషకాహారాన్ని అందిస్తాయని చెప్పారు.ప్రతి తల్లి మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,అనంతరం తల్లిపాలతో పాటు పౌష్టికాహారం అందించాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా గర్భిణీ మహిళలకు శ్రీమంతం నిర్వహించారు.అలాగే ఆరు నెలలు నిండిన చిన్నారులకు వైస్ చైర్మన్ శ్రీమతి మేడిశెట్టి ఉమా శ్రీధర్,సూపర్వైజర్ నాగమణి,చేతుల మీదుగా అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ దూలం శోభ,ఆయా బాలలక్ష్మి,ఆశా కార్యకర్తలు,గర్భిణీలు, బాలింతలు,తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు





సదాశివపేట మండల ఆగష్టు 05 (మనప్రజాప్రతినిధి):సదాశివపేట రవీంద్ర నగర్ లోని నల్ల పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి రావడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఆషాడ మాసం అమ్మవారికి బోనాలు సమర్పించినట్లయితే కోరిన కోరికలు తిరుతాయని, భక్తుల నమ్మకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రాంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు, ఆశిరెడ్డి, శరత్ చంద్ర, నల్ల పోచమ్మ ఆలయ కమిటీ న భ్యులు ఎగ వామిడి నాగరాజు, ఎగ మామిడి సురేష్, ఎగమామిడి సునందరావు, పెద్దలోడి పాండు పెద్దలోడి బసంతి, పెద్దలోడి రవీందర్, తలారి శివ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ పండుగ వేడుకలు



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,జనగామ :జనగామ నియోజకవర్గం. జనగామ పట్టణంలోని ఇరవై రెండవ వార్డులో గల కట్ట మైసమ్మ దేవాలయంలో తెలంగాణ వీరభద్ర కులస్తులు మైసమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వీరభద్ర కులస్తుల ఆహ్వాన మేరకు జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి కడకంచి బాలమణి శ్రీనివాస్, పండుగ వేడుకలకు హాజరై,ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అలాగే అమ్మవారి ఆశీస్సులు జనగామ పట్టణ ప్రజలందరి పైన ఉండాలని అలాగే పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో, సంతోషంగా ఉండాలని ఆ అమ్మవారిని కోరుకున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇరవై రెండవ వార్డు సభ్యులు,భక్తులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల లో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్ ఎమ్మెల్యే బండారి



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:ఉప్పల్ బీరప్ప గడ్డ డివిజన్లోని శ్రీ సాయిరాం నగర్ కాలనీ, ధర్మపురి కాలనీ, శ్రీనగర్ కాలనీకి సంబంధించిన సుమారు 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న మెయిన్ మంచినీటి పైప్ లైన్ శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడమే మా ముఖ్య లక్ష్యం అని ఎమ్మెల్యే ఎలక్షన్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు.బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పదవీకాలం పూర్తి అయిన కూడా ప్రజల అవసరాలను గుర్తిస్తూ నిరంతరం ప్రజలతో మమేకమై పని చేస్తూ ముందుకు సాగుతున్నారని అభినందించారు.అదేవిధంగా ఒక మంచి నాయకున్ని ఎన్నుకుంటే మౌలిక సదుపాయాల ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేస్తాడని,అదేవిధంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనిచేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో డీజీఎం సుప్రియ,మేనేజర్ కిష్టయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ శేఖర్, సాయిరాం నగర్ కాలనీ , ధర్మపురి కాలనీ,శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీ మహిళలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాప్రా చెరువులో హైడ్రా...



మనప్రజాప్రతినిధి //వేద్చల: ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా చెరువులో హైడ్రా ఆధ్వర్యంలో కొనసాగుతున్న సుందరీకరణ,అభివృద్ధి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాలనీ వాసులు, అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా చెరువు చుట్టూ చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే, పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.చెరువును ప్రజలకు ఆహ్లాదకరమైన విహార ప్రదేశంగా తీర్చిదిద్దడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.చెరువు అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన వాతావరణం,వాకింగ్ ట్రాక్, పచ్చదనం, విశ్రాంతి కోసం అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుంటూ అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.స్థానికులు చెరువు అభివృద్ధిపై తమ అభిప్రాయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.కాప్రా చెరువును నియోజకవర్గానికి ఆదర్శవంతమైన పర్యావరణ, వినోద కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నవీన్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట రూరల్ పోలీస్విద్యావంతులే ఎక్కువగా సైబర్ మోసాల బారిన పడుతున్నారు.“ సోషల్ మీడియా వేదికగా అత్యధికంగా సైబర్ మోసాలు జరుగుతున్నాయి.ఎక్కడో ఉన్న సైబర్ మోసగాడు ప్రజలకు అత్యాశ చూపి ఆర్థిక నష్టం కలిగిస్తున్నారు.అనవసరంగా వ్యక్తిగత ఫొటోలు, వివరాలు సోషల్ మీడియాలో పెట్టొద్దు.సురక్షా తిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడిన ఎస్పీ నరసింహ ఐపీఎస్ స్వతంత్ర మాసం ఆగస్టు 15 సందర్భంగా ఆగస్టు మాసంలో సురక్షా కా తిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ కార్యక్రమాన్ని రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో వారు ప్రణాళిక చేసినారు. దీనిలో భాగంగా ఈరోజు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ సూర్యాపేట రూరల్ పరిధిలో గల చందన ఫార్మసీ కళాశాల నందు అవగాహన పోస్టర్ ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ‘సురక్షా కా తిరంగా – సైబర్ స్వతంత్ర తెలంగాణ’ కార్యక్రమంలో భాగంగా బుధవారం సూర్యాపేట రూరల్ పరిధిలోని చందన ఫార్మసీ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్టు 15) సందర్భంగా ఆగస్టు మాసమంతా ప్రజలను, యువతను సైబర్ నేరాలపై చైతన్య పరచడం జరుగుతుంది అని తెలిపారు.విద్యావంతులే ఎక్కువగా సైబర్ మోసాల బారిన పడుతున్నారని, ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా అత్యధికంగా ఈ మోసాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజల అత్యాశను, అవసరాలను, అవగాహన లోపాన్ని ఆసరాగా చేసుకుని ఎక్కడో ఉన్న సైబర్ మోసగాళ్లు ప్రజలకు ఆర్థిక నష్టం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. తక్కువ పెట్టుబడితో తక్కువ రోజుల్లోనే ఎక్కువ లాభాలు వస్తాయని, తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తామని చెప్పే మాటలను నమ్మి మోసపోవద్దు. సోషల్ మీడియాలో, ఈమెయిల్స్ లేదా ఫోన్ ద్వారా అపరిచితులు సంప్రదిస్తే, బ్లూ లింక్స్ వస్తే వాటిని అనుసరించి వ్యక్తిగత వివరాలు, ఫొటోలను పంచుకోవద్దు అన్నారు. బహుమతులు వచ్చాయంటూ చేసే మోసపూరిత ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలి అన్నారు. సైబర్ మోసాల నివారణకు, ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రతి బుధవారం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ‘సైబర్ జాగృక్త దివాస్’ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. యువత, విద్యార్థులు సైబర్ సెక్యూరిటీ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత లింకులను క్లిక్ చేయకుండా సురక్షితంగా ఉండాలని ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.సైబర్ మోసాలు జరుగుతున్న విధానాన్ని పాటల రూపంలో పోలీస్ కళాబృందం విద్యార్థులకు వివరించింది.ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ, రూరల్ ఎస్సై అనిల్, షీ టీం ఎస్సై నీలిమ, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, సైబర్ సెక్యూరిటీ సెల్ సిబ్బంది, రూరల్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

# సైబర్ క్రైమ్ ల మీద అవగాహన సదస్సు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:అపరిచితుల మాటలు నమ్మి ఆన్లైన్ లో డబ్బు పంపించవద్దు – బహుమతులు, తక్కువ వడ్డీ లోన్లు, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం అని ఎవరైనా చెబితే సైబర్ మోసగాలు అని గుర్తించండి.“విద్యార్థులు ఇంటర్నెట్ ను విద్య కోసం, విజ్ఞానం కోసం ఉపయోగించాలి. బ్యాంక్ ఖాతా వివరాలు అడిగిన, సర్వీస్ ఛార్జింగ్ చెల్లించమన్న సైబర్ మోసగాడు అని గుర్తించండి. ఆన్లైన్ పెట్టుబడులు, డిజిటల్ అరెస్ట్ అంటే నమ్మవొద్దు.సురక్ష కా తిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ, సైబర్ జాగృక్త దివాస్ కార్యక్రమంలో భాగంగా సైబర్ మోసాలు, వాటి నివారణ ,సైబర్ మోసాలు జరుగుతున్న విధానం గురించి, వాటి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. స్వతంత్ర దినోత్సవం ఆగస్టు 15 సందర్భంగా ఈ ఆగస్టు మాసాన్ని సురక్ష కా స్థిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ కార్యక్రమం నిర్వహిస్తూ సైబర్ మోసాల పట్ల ప్రజలను చైతన్యవంతం చేయడానికి ప్రణాళిక చేయడం జరిగిందని మధిర టౌన్ సీఐ అన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సాంకేతికత పెరిగిన కొద్దీ సమాజంలో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని ప్రతి ఒక్కరికి వేగమంతమైన ఇంటర్నెట్ అందుబాటులో ఉంటుందని, ప్రజలకు అవసరమైన వనరులు పెరిగాయని విలాసాలు పెరిగాయని అన్నారు. ఈ క్రమంలో అవగాహన లోపం వల్ల అపరిచితులు చెప్పే మాటలు నమ్మి వివిధ రకాలుగా పెట్టుబడులు పెట్టడం వ్యక్తిగత వివరాలు తెలపడం ఓటిపి పిన్ నెంబర్ వివరాలు తెలపడం వల్ల సైబర్ మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. అపరిచితుల మాటలు నమ్మి ఆన్‌లైన్‌లో ఎవరికీ డబ్బులు పంపించవద్దని అన్నారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరగాళ్లు సరికొత్త పంథాలో అమాయకులను మోసం చేస్తున్నారని అన్నారు. సమాజంలో సైబర్ మోసాలు జరుగుతున్న విధానాలను ఆయన వ్యాపారస్తులకు క్షుణ్ణంగా వివరించారు. గతంలో దేశవ్యాప్తంగా 2024 సంవత్సర కాలంలో 25వేల కోట్లు సైబర్ మోసగాళ్ళు దొంగలించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పోలీసు శాఖ తీసుకున్న చర్యలు, ప్రజా అవగాహన కార్యక్రమాల వల్ల 2025 సంవత్సరంలో సైబర్ మోసాలు చాలా తగ్గుదల నమోదైనది, దీనిపై ఇంకా ప్రజల్లో చైతన్యం రావాలి. సైబర్ మోసానికి గురైన డబ్బు దేశం దాటిపోతోంది అన్నారు. ప్రజల అత్యాశ, దురాశ వల్లనే ఎక్కువ మోసాలు జరుగుతున్నాయి అన్నారు. ఇంటి వద్ద ఉండే డబ్బు సంపాదించవచ్చు అంటే నమ్మి సర్వీస్ ఛార్జీలు చెల్లిస్తున్నారు, డిజిటల్ అరెస్ట్ అంటే భయపడి డబ్బులు పంపిస్తున్నారు, ఆన్లైన్ లో పెట్టుబడితే ఎక్కువ లాభం వస్తుంది అని నమ్మించి తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం చూపి ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టగానే మోసం చేసి డబ్బు దోచేస్తున్నారు. మరి ఇలాంటి సైబర్ మోసాలకు విద్యావంతులు బాధితులు అవుతున్నారు అన్నారు. గతంలో ఇలాంటి మోసాలకు గురైన విధానాన్ని విద్యార్థులు తెలిపినారు. విలువైన బహుమతులు వచ్చాయని, తక్కువ వడ్డీకే లోన్లు ఇస్తామని, లేదా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని ఎవరైనా చెబితే వారిని సైబర్ మోసగాళ్లుగా గుర్తించాలి. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి ఆన్‌లైన్ ద్వారా ఎలాంటి నగదు బదిలీలు చేయకూడదు. సాంకేతికతపై అవగాహన ఉన్న విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండటమే

# పక్కా ఓటర్ల జాబితాయే లక్ష్యం



మనప్రజాప్రతినిధి// సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లాఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఆర్‌డీవో, తహసీల్దార్‌తో పాటు బీఎల్‌ఓ సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలతో కలెక్టర్ బుధవారం సూర్యాపేట మండల కేంద్రంలో సూర్యపేట తహసిల్దార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఎన్యూమరేషన్ ఫారాల క్షేత్రస్థాయి పరిశీలన సమావేశంలో ప్రధానంగా ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ, డేటా నమోదుపై క్షుణ్ణంగా సమీక్షించారు. ప్రజల నుంచి వచ్చిన ఫారాలను క్షేత్రస్థాయిలో రీ–వెరిఫికేషన్ చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా అన్ కలెక్టెడ్ ఫారాలకు సంబంధించి ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్ కేటగిరీల వారి వివరాలను పక్కాగా నిర్ధారించుకోవాలని చెప్పారు. ఎక్కడైనా డూప్లికేట్ ఓట్లు లేదా ఒకే రకమైన సమాచారం నమోదై ఉంటే వాటిని వెంటనే గుర్తించి సరి చేయాలని ఆదేశించారు.సవరణ ప్రక్రియకు గడువు పొడిగించినందున లభించిన కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఏ ఒక్క అర్హుడి ఓటు మిస్ కాకుండా, ఎలాంటి తప్పుల్లేని ఓటర్ల జాబితాను సిద్ధం చేసే బాధ్యత బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లపై ఉందన్నారు. కలెక్టరేట్ అధికారులు సైతం మండలాల వారీగా డేటాను క్రాస్ చెక్ చేస్తున్నారని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారంలో డిక్లరేషన్ ఇచ్చేటప్పుడు ఒక్క చోటే దరఖాస్తు చేస్తున్నాం అని సంతకం చేస్తారని గుర్తుచేశారు. ఒకవేళ కావాలని డూప్లికేట్ ఫారాలు సమర్పించినా, తప్పుడు వివరాలు ఇచ్చినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్ రావు తాసిల్దార్ సాయి గౌడ్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు వాగును సందర్శించిన పోలీస్ కమిషనర్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం...జలగం నగర్ – కాల్వొడ్డు మధ్య వున్న మున్నేరు వంతెన వద్ద నీటి ఉధృతి ప్రవహించడం ద్వారా తాత్కాలికంగా నిర్మించిన చాప్టాలు దెబ్బ తినడంతో వాహనాలు, ప్రయాణికులు ప్రమాదాల భారీన పడకుండా పాత మున్నేరు వంతెన పై ద్విచక్ర వాహనాలను తిరిగి తాత్కాలికంగా పునరుద్ధరించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ట్రాఫిక్ పోలీసులకు ఆదేశించారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని గతంలో పడిన భారీ వర్షాలతో మున్నేరు వద్ద నీటి ఉధృతి ప్రవహించడంతో స్థానిక ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు, ట్రాఫిక్ అంతరాయం, వాహనాలు, ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మున్నేరు ప్రాంతాన్ని సందర్శించి అధికారులకు ముందస్తు పలు సూచనలు చేశారు.

# మర్మాముల గ్రామంలో ఎఫ్ ఎఫ్ ఎస్ పై అవగాహన కార్యక్రమం



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,మద్దూరు, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. మద్దూరు మండలం, మర్మాముల గ్రామంలో రైతులకు గ్రామ సర్పంచ్.సుందరగిరి సత్యనారాయణ గౌడ్, ఫార్మర్ రిజిస్ట్రీ (ఖీఘతీఎవతీ ×ఐ) మరియు ఎరువుల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ వర్క్ ఫర్టిలైజర్ సేల్ యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ ప్రాధాన్యత, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్ అవసరం,ఎఫ్ ఎఫ్ ఎస్.యాప్ ద్వారా ఎరువుల కొనుగోలు విధానం, భూమి, పంట వివరాల నమోదు, క్యూఆర్ కోడ్ ద్వారా ఎరువుల పొందే ప్రక్రియను వివరించారు.అలాగే రైతుల ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను చేపట్టి,రైతులు త్వరగా నమోదు పూర్తి చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అశోక్, ఏ ఈ ఓ.అనూష మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.